ప్రతి దరఖాస్తు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్
- వార్డు సభలు పరిశీలించి సూచనలు
- పల్లెల్లో కొనసాగుతున్న గ్రామసభలు

షాద్‌నగర్‌టౌన్, జనవరి 22 : ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతి దరఖాస్తును తీసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. షాద్‌నగర్ పట్టణంలోని 11, 22వ వార్డులో నిర్వహించిన వార్డు సభలను, సభల వద్ద ఏర్పాటు చేసిన జాబితాలను ఆర్డీవో సరితతో కలిసి బుధవారం పరిశీలించారు. వార్డు సభల వివరాలను మున్సిపల్ కమిషనర్ వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే వారికి ఎలాంటి సందేహం ఉన్నా నివృత్తి చేయాలన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : 11వ వార్డు సభలో ఏర్పాటు చేసిన జాబితాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

మున్సిపాలిటీ పరిధిలో..

షాద్‌నగర్‌టౌన్/షాద్‌నగర్‌రూరల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని 13, 14వ వార్డులు, ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎల్లంపల్లిలో నిర్వహించిన వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, కమిషనర్ వెంకన్నతో కలిసి పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్య, పోలీస్, ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో డీఎం ఉష ఆధ్వర్యంలో మేకగూడ, సంఘీగూడ గ్రామాలకు వెళ్లేలా ఏర్పాటు చేసిన బస్సులను ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో బన్సీలాల్, మార్కెటు కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పోలేపల్లిలో..

ఆమనగల్లు : మండల పరిధిలోని పోలేపల్లిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యాట గీత, ఎంపీడీవో కుసుమ మాధురి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మేడిగడ్డ, మంగళపల్లి, రాంనుంతల, సీతారాంనగర్ తండా, శెట్టిపల్లి, శంకర్‌కొండతండా, సింగంపల్లితో పాటు మున్సిపాలిటీ పరిధిలోని , 5, 8,12, 15 వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభల్లో తహసీల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ వసంత, ఆర్ఐలు చెన్నకేశవులు, సంపత్, సర్వేయర్ రవి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు వార్డు అధికారులు పాల్గొన్నారు.

ఆవురుపల్లిలో..

మాడ్గుల : మండల పరిధిలోని ఆవురుపల్లిలో ప్రభుత్వ అధికారులు గ్రామస్తుల సమక్షంలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం హాజరై రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. అర్హులందరూ వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

అనాజ్‌పూర్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిధిలోని అనాజ్‌పూర్‌లో నిర్వహించిన గ్రామ సభలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్గొండగూడలో..

షాబాద్ : గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడుతామని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని ఎల్గొండగూడలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ మధు, మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరుట్లలో..

మంచాల : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల, బోడకొండ, సత్తితండా, కొర్రవాని తండాల్లో ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఆరుట్లలో జరిగిన సభలో హనుమంత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్ రావు, సహకార సంఘం డైరెక్టర్లు జనార్దన్‌రెడ్డి, జెనిగ వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, పాల్గొన్నారు.

మంచాల : ఆరుట్ల గ్రామసభలో మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి

అంతారంలో..

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల, శంకర్ పల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో రెండో రోజు గ్రామసభలు కొనసాగాయి. చేవెళ్ల మండల పరిధిలో అంతారం, తల్లారం, కేసారం, గుండాల, ఎన్కేపల్లి, రావులపల్లి, బస్తేపూర్, ఊరెళ్ల, కండవాడ, దామరగిద్ద, రేగడిఘనపూర్, నాన్చేరు, కుమ్మెర, రామన్నగూడ, శంకర్ పల్లి మండల పరిధిలో మోకిలా తండాలో గ్రామసభలు నిర్వహించారు. అంతారంలో తహసీల్దార్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మోకిలా తండాలో జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు అధ్యక్షతన సభ నిర్వహించారు.

ఆదిబట్లలో..

ఆదిబట్ల : ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని రాందాస్‌పల్లి, పటేల్‌గూడ, బొంగుళూర్, మంగల్‌పల్లిలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, ఆర్ఐ పుష్పలత, మున్సిపల్ మేనేజర్ రవి, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

ఇన్ముల్‌నర్వలో..

కొత్తూరు : మండల, మున్సిపాలిటీ పరిధిలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను తీసుకున్నారు. ఇన్ముల్ నర్వలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో అరుంధతి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య పాల్గొన్నారు. అలాగే 6వ నిర్వహించిన గ్రామ సభలో కౌన్సిలర్ హేమా దేవేందర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ పాల్గొన్నారు.

అప్పారెడ్డిగూడలో..

నందిగామ : నందిగామ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ, మేకగూడ, మొదళ్లగూడ, కన్హ, తళ్లగూడ, మొత్కులగూడ, వెంకమ్మగూడలో బుధవారం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

షాబాద్ : ఎల్గొండగూడలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వేదికపై చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ

ఆమనగల్లు : పోలేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లబ్దుల్లాపూర్‌మెట్ : అనాజ్‌పూర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులతోనే సరి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంచాల, జనవరి 22 : సీఎం రేవంత్‌రెడ్డి పాలన చూస్తే వట్టి దరఖాస్తుల పాలనగా గ్రామసభలు మారాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరుట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాటిని అమలు చేయకుండా గ్రామాల్లో దరఖాస్తుల పేరుతో ప్రజలను హడావుడి చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి బీసీ కుల గణన పేరుతో దరఖాస్తులు తీసుకున్నదని తెలిపారు. మళ్లీ నేడు ప్రజాపాలన గ్రామ సభల్లో నాలుగు గ్యారెంటీల పేరుతో మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాషా, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్నం రాము, నాయకులు చిందం రఘుపతి, చిందం జంగయ్య, బైకని మహేందర్, మొర్రి ఐలయ్య, లాలాగారి శ్రీకాంత్, బర్మల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేస్తున్న సామ రంగారెడ్డి తదితరులు

చేవెళ్ల, రూరల్, 22 జనవరి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 110 మందికి దాత సామ రంగా రెడ్డి ఆర్థిక సౌజన్యంతో గ్రామ పాఠశాలల అభివృద్ధి కమిటీ సమక్షంలో స్పోర్ట్స్ డ్రెస్, షూస్, టై, బెల్టులు, ఐడీ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ మంచి కార్యక్రమానికి ముందుకొచ్చిన పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సామ రంగారెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యుడు సామ మాణిక్యారెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమేశ్, వీరయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్, గ్రామస్తులు విఠల్‌రెడ్డి, శ్రీశైలం, కృష్ణారెడ్డి, శ్యామలయ్య, జంగయ్యగౌడ్, నరేందర్ గౌడ్, మల్లేశ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

మాడ్గుల, జనవరి 22 : మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట మైసమ్మ బుధవారం మృతి చెందింది. ఈ విషయమై బీఆర్ఎస్ నాయకుడు రెడ్డి కృష్ణారెడ్డి, ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన రూ.3 వేలు ఆర్థిక సహాయం గ్రామ యువకులతో అందజేయించారు. కార్యక్రమంలో కట్ట జంగయ్య, అంజయ్య, మహేశ్, ఈశ్వర్, అచ్చయ్య, శేఖర్, జంగయ్య, ఈదయ్య, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

మంచాల : ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీడీవో బాలశంకర్

షాబాద్ : విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

- విద్యార్థులతో ర్యాలీలు
- ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన అధికారులు

జిల్లాలో బుధవారం రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అధికారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవోలు, ఎంఈవోలు, సీఐలు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్ నెట్‌వర్క్, రంగారెడ్డి జిల్లా జనవరి 22

ఇబ్రహీంపట్నంరూరల్ : ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

యాచారం : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కడ్తాల్ : ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ శివప్రసాద్

చేవెళ్ల టౌన్: భారీ ర్యాలీతో ప్లకార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి

ఆదిబట్ల, జనవరి 22 : ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులు 50 మందికి ఆల్ ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, మహేందర్, పాఠశాల చైర్మన్ సునీత, మాజీ వార్డు సభ్యుడు రవీందర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్, గౌడ సంఘం అధ్యక్షులు యాదయ్య, వెంకటేశ్, గోదాసు రవీందర్, పురుషోత్తం, శిగ కుమార్‌గౌడ్, మధు, ఉపాధ్యాయులు రామచంద్రయ్య, ఆంజనేయులు, యాదయ్య, దశరథ, పాండునాయక్, అరుణ, వాణి,సమత తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న జడ్పర్ల టోల్‌ప్లాజా నిర్వాహకులు

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

షాద్‌నగర్‌రూరల్, జనవరి 22 : ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జడ్పర్ల టోల్‌ప్లాజా అధికారులు రామన్, సీఈవో ఇబ్రహీం, ప్రాజెక్టు మేనేజర్ విశ్వానాథ్‌రాజు, సీనియర్ మేనజర్ విజయబాబు అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ ఉన్నత పాఠశాలలో ఐసడక్ ఆధ్వర్యంలో బాలురు, బాలికలకు ఆధునిక సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో నూతనంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేసినందుకు టోల్ ప్లాజా నిర్వాహకులకు పాఠశాల హెచ్ఎం జయమ్మ, మాజీ సర్పంచ్ కృష్ణయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధి మర్రిపల్లిలో రూ.10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్ పాశం అర్చన, కమిషనర్ రవీందర్‌రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. - పెద్దఅంబర్‌పేట, జనవరి 22

మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం కౌన్సిలర్ మాండన్ దివ్య ప్రారంభించారు. - ఆమనగల్లు, జనవరి 22



మండల పరిధిలోని గండిచెరువు గ్రామానికి చెందిన దుర్గమ్మకు సీఎం సహాయ నిధి మంజూరైన రూ.46వేల చెక్కును అందజేస్తున్న గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ చౌదరిమెట్టు భాస్కర్‌చారి -అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 22

పరిసరాల శుభ్రతే ముఖ్యం

కొత్తూరు, జనవరి 23 : పరిసరాల శుభ్రతే ముఖ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బుధవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో కొత్తూరు స్వచ్ఛంగా మారుతుందన్నారు. అనంతరం కౌన్సిలర్ బ్యాగరి ప్రసన్నలత మాట్లాడుతూ రూ. 5 లక్షల మున్సిపల్ నిధులతో పశువుల దవాఖాన నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు అంర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు, మాదరం నరసింహగౌడ్, గోపాల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ జంగగళ్ల కృష్ణయ్య, బండి శ్రవణ్, యాదయ్య, రాజు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ ఉండాలి

చేవెళ్లటౌన్, జనవరి 22 : ప్రతి వాహనానికి తప్పనిసరిగా నంబర్ ప్లేట్ ఉండాలని చేవెళ్ల ఎస్సై సంతోష్ రెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్లలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్లు లేని 25 ద్విచక్ర వాహనాలను పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనానికి నంబర్ ప్లేటు లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నంబర్ ప్లేట్లు లేని 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

యాచారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థులు

యాచారం, జనవరి 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పలువురు విద్యార్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈవో, హెచ్ఎం, పీఈటీ, క్లర్క్, అటెండర్, రాజకీయ నాయకులుగా వ్యవహరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నందిగామ, జనవరి 22 : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని షాద్‌నగర్ షీ టీం ఎస్సై గోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చేగూరు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం షీ టీం ఎస్సై ఆధ్వర్యంలో మత్తు మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌తో వచ్చే సమస్యలు. నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేగూరులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం ఎస్సై గోపాల్‌రెడ్డి

పట్టాలిచ్చేదాకా పోరాటం ఆగదు

సభలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు ఈటీ నర్సింహ

పెద్దఅంబర్‌పేట, జనవరి 22: భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నర్సింహ డిమాండ్ చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ భూపోరాటం పేరుతో మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు రావినారాయణరెడ్డి ఫేజ్-3లో గుడిసెలు వేసి రెండేండ్లు పూర్తయి మూడో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆర్ఎన్ఆర్ కాలనీలో బుధవారం భారీ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పేదకు భూమి పంచే వరకు పోరాటం ఆగదని, పేదల తరపున సీపీఐ ఎప్పటికీ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆంధోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి, పల్లె నర్సింహ, సామిడి శేకర్‌రెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

శివలీల(ఫైల్)

షాద్‌నగర్, జనవరి 22 : లాడ్జిలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన షాద్‌నగర్‌లో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిద్ద పంచాయతీలోని పిట్టలగడ్డ తండాకు చెందిన శివలీల (35) మూడు రోజుల క్రితం ఓ వ్యక్తితో కలిసి పట్టణంలోని సంగమేశ్వర లాడ్జిలో గదిని అద్దెకు తీసుకున్నారు. మూడు రోజులుగా ఇరువురు గదిలోనే ఉన్నారని భావించిన లాడ్జి సిబ్బంది బుధవారం దుర్వాసన రావడంతో గది తలుపులు తెరిచి చూడగా శివలీల మృతదేహం కనిపించింది. ఈ విషయాన్ని షాద్‌నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని సర్కార్ దవాఖానకు తరలించారు. మూడు రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళతో పాటు గదిలో ఉన్న వ్యక్తి హత్య చేశాడా ? లేదా ఇతర కారణాలతో మృతి చెందిందా అనే విషయం దర్యాప్తులో తెలుస్తుందని పోలీసులు చెప్పారు. అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందినట్లు కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. మృతురాలికి భర్త లేడని, ఓ కుమారుడు ఉన్నట్లు పోలీసులు చెప్పారు.